

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం 27 ఫిబ్రవరి 2025 4 పేజీలు




### ఎన్నికల సంఘం నిబంధనల మేరకు

## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఏం.ఎల్.సి. ఎన్నికలు సజావుగా ఎన్నికల నిబంధనల మేరకు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం సందర్శించారు. ఈ నెల 27 న జరుగనున్న మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజక వర్గాల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. 8 రూట్లలో 54 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు నిర్వహణకు 48 మంది ప్రెసిడింగ్ అధికారులు, 48 మంది సహాయ ప్రెసైడింగ్ అధికారులు, 116 మంది ఒపిఒ లను, 52 మంది మైక్రో పరిశీలకులను నియమించడం జరిగిందని తెలిపారు. ఏం.ఎల్.సి.పట్టభద్రుల నియోజక వర్గానికి 29 పోలింగ్ కేంద్రాల్లో 16410 మంది ఓటర్లు ఉండగా ఇందులో 11616 మంది పురుషులు, 4793 మంది మహిళలు, ఒక థర్డ్ జెండర్, ఉపాధ్యాయ నియోజక వర్గంలో 25 పోలింగ్ కేంద్రాల్లో 2011 మంది ఓటర్లు కాగా, ఇందులో 1307 మంది పురుషులు, 704 మంది మహిళలు (మిగతా 2లో)





### తాండూర్ త్రిలింగ రామేశ్వరాలయంలో

## ప్రత్యేక పూజలు చేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

### - ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

**సూర్య , నాగిరెడ్డిపేట్**

మహాశివరాత్రి సందర్భంగా అతి పురాతన మైన ఎంతో ప్రసిద్ధి చెందిన శైవ క్షేత్రమైన నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో గల త్రీలింగ రామేశ్వరాలయాన్ని బుధవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దర్శించుకుని ఆలయంలో అభిషేకం(మిగతా 2లో)



### శివనామస్మరణతో

## మార్మోగిన దేవాలయాలు

### - మద్దికుంట బుగ్గ రామేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలోని పలు శివాలయాల్లో శివనామస్మరణతో మార్మోగాయి. అంతేగాకుండా జిల్లాల్లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన భిక్కనూరు స్వయంభులింగ సిద్దరామేశ్వర స్వామి ఆలయంలో ఉదయం నుండే భక్తులు బారులు తీరారు. తాడ్వాయి మండలంలోని కృష్ణాజివాడి గ్రామంలో రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తులు పోటెత్తారు. తాడ్వాయి మండలంలోని సంతాయి పేట్ భీమేశ్వర ఆలయంలో భక్తులతో కిటకిటలాడాయి. బండ రామేశ్వర పల్లి లో భీమేశ్వరాలయంలో కూడా భక్తులు ఉదయం నుంచి స్వామి వారి దర్శనం చేసుకుంటు న్నారు. కామారెడ్డి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో విశ్వనాధేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు తీసుకు న్నారు. దేవునిపల్లి గాయత్రి నగర్ లో మరకత మహా లింగేశ్వర ఆలయంలో కూడా స్వామివారికి ఉదయం నుండే ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు అభిషేకాలు (మిగతా 2లో)










# శివనామస్మరణతో మార్మోగిన దేవాలయాలు

**(మొదటి పేజీ తరువాయి)**

అర్చనలు తోపాటు భక్తులతో కిటకిటలాడాయి. మాచారెడ్డి మండలంలోని మద్దికుంట గ్రామంలో వెలసిన బుగ్గరామ లింగేశ్వర స్వామి దేవాలయాన్ని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఉదయాన్నే స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం షబ్బీర్ అలీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆలయాలు శివ నామస్మర ణతో మార్మోగుతున్నాయి అని అన్నారు. అంతేకా కుండా పవిత్ర మహాశివరాత్రి రోజున ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు పోటేత్తారు. తినేత్రుడిని స్మరిస్తూ..భక్తి పారవశ్యంలో మునిగి తేలుతున్నారన్నారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు ప్రజలందరూ నిర్వహిస్తున్నారన్నారు. ముఖ్యంగా మద్దికుంట బుగ్గ రామేశ్వర ఆలయంలో లక్షల సంఖ్యలో భక్తులు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.మద్దిగుంట బుగ్గ రామేశ్వరుడు తన శక్తితో నా ద్వారా అభివృద్ధి చేసే అవకాశం కల్పించడం నా అదృష్టం అన్నారు. అంతేకాకుండా ఈ ఆలయాన్ని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందుతుందని ఆశ భవం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా శైవ క్షేత్రాల్లో మహాశివరాత్రి వేడకలు ఘనంగా జరుగుతున్నాయి అని షబ్బీర్ అలీ అన్నారు. విశ్వనాధుడిని దర్శించుకునేందుకు ప్రజలు ఉదయం నుంచే బారులు తీరుతున్నారు. పలు ఆలయాల్లో సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నాను అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ మహా శివరాత్రి శు భాకాంక్షలు తెలియ చేశారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు లోయలపల్లి నర్సింగ్ రావు కామారెడ్డి పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు మండల అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి మాచారెడ్డి మండల అధ్యక్షులు రామారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మద్దికుంట గ్రామ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు సర్పంచ్ ఇతర గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఇలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# చార్భాయ్ ఖర్కానాను తొలగిస్తే ఊరుకోం

**- తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తేక్క వెల్లడి.**

**సూర్య మోర్తాడ్**

మండల కేంద్రం లోని శివారులో గల చార్భయ్ ఖర్కానను తొలగించే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తేక్క అన్నారు. శనివారం విలేకర్ల సమావేశం లో ఆమె మాట్లాడారు. గత 40 సంవత్సరాల క్రితం ప్రస్తుతం ఉన్న స్థలంలో చార్భయ్ ఖర్కానా భవన నిర్మాణం జరిగిందన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు సుమారు 6 వేల కు పైగా బీడీ కార్మికులు



పని చేస్తూ ఉపాధి పొందుతున్నారని తెలిపారు. నూతనంగా వేయనున్న జాతీయ రహదారి రోడ్డు పనుల్లో భాగంగా గాండ్లపేట్ గ్రామం శివారు నుండి తిమ్మాపూర్ రోడ్డు ప్రక్కన గల చార్భయ్ ఖర్కానా మీదుగా వెలుతుండటంతో ఖర్కానా పూర్తిగా తొలగించడం జరుగుతుందన్నారు. ఇలా జరిగితే బీడీ కార్మికులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఎందుకంటే ఈ సెంటర్ ను తొలగిస్తే ఎక్కడో దూర ప్రాంతంలో గల సెంటర్ కు అనుసంధానం చేస్తే కార్మికుల పరిస్థితి దారుణంగా మారుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న ఖర్కానా అన్ని గ్రామాలకు అందుబాటులో ఉన్నందున బీడీ కార్మికులకు సౌకర్యం గా ఉందన్నారు. జాతీయ రహదారి పేరిట ఖర్కానా తొలగిస్తున్నట్లు తెలియగానే కార్మికులు



ఆందోళనలకు లోనవుతున్నారని చెప్పారు. ఏదైనా సమస్య వస్తే ఈ ఖర్కానా యాజ మాన్యానికి చెప్పుకోడానికి అవకాశం ఉంటుందన్నారు. ఖర్కానా ను తొలగించకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఒకవేళ బీడీ కార్మికుల ఉపాధి పై దెబ్బ కొడితే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ కార్యాల యం ముందు ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఖర్కానా ను తొలగించే ప్రయత్నం వెనక్కి తీసుకొనే వరకు ఉద్యమం చేస్తామని మరోసారి స్పష్టం చేశారు. ఇకనైనా బీడీ కార్మికుల భవిష్య త్తును దృష్టిలో పెట్టుకొని నిర్ణయ౦ం తీసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీడీ కార్మికులు, టేకే దారులు పాల్గొన్నారు.

## కుంటలో పడి మహిళ మృతి

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండలంలోని మోతే గ్రామానికి చెందిన పాగాల సంగవ్వ 53 అనే మహిళ కుంటలో పడి మృతి చెందిందని లింగంపేట్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.పాగాల సాయవ్వ తన భర్త పాగాల భూమయ్యను దగ్గు దమ్ముతో బాధపడు తుండగా అతనిని గత వారం రోజుల క్రితం ఎల్లారెడ్డి ప్రైవేట్ దవాఖానలో తీసుకువెళ్లి చూపించిన ఆరోగ్యం బాగుపడక పోవడంతో మళ్లి నాలుగు రోజుల క్రితం కామారెడ్డి ప్రైవేట్ దవాఖానాలో చూపించుకున్న ఆరోగ్యం నయం కాలేదన్నారు.మందులు తీసుకొని ఇంటికి వచ్చామన్నారు.ఇంటికి వచ్చినప్పటి నుండి నా భార్య పాగాల సంగవ్వ పిచ్చిపిచ్చిగా చేస్తూ మతిస్థిమితం కోల్పోయిందన్నారు.ఈనెల 25 న సాయంత్రం 6:30 నిమిషాములకు నా భార్య పాగాల సంగవ్వ ఇంట్లో నుంచి బయటకు వెళ్లడంతో వెంటనే నా కుమారుడు కిషన్ తన తల్లి కొరకు వెతుకుతుండగా గ్రామ శివారులోని కుడుకుంట్ల కుంటలో పడి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుండగా గ్రామస్తుడు సత్తూరి రాములు,భాగాల కిషన్ బయటకుతీసి ఇంటికి తీసుకురాగా నా భార్య మృతి చెందిందని అన్నారు.భర్త పాగాల భూమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందన్నారు.

## ఆలయ ఆవరణలో వైద్య సేవలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీసిద్ధిరామేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో మండల వైద్యాధికారి దివ్య సూచనల మేరకు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సతీష్ ఉన్నారు.

## ఈత రాక నదిలో యువకుడి మృతి

**సూర్య రెంజల్ :**



మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరిలో బుధవారం ఈత రాక యువకుడు మృతి చెందినట్లు ఎస్సై సాయన్న తెలిపారు.కథనం మేరకు వివరాల్లోకి వెళ్తే బోధన్ మండలం బర్దిపూర్ గ్రామానికి చెందిన ఆయిటి వర్ధన్ (23) అనే యువకుడు కందకుర్తి గోదావరి నదిలో స్నానం ఆచరించడానికి ఉదయం 10 గంటల సమయంలో వచ్చామని, స్నానమా చరిస్తున్న సమయంలో ఈత రాకపోవడంతో నీట మునిగిపోయాడని స్నేహితుడు విగ్నేష్ తెలిపాడని ఎస్ఐ పేర్కొన్నారు. మృతుడి తల్లి ఆయిటి స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## వైభవంగా మల్లికార్జున స్వామికి గంపల సమర్పణ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో ఉన్న మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవాలలో భాగంగా రెండో రోజు బుధవారం ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి గంపల సమర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ యాదవ సంఘం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయంతో పాటు ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామదేవతల ఆలయాలలో ప్రత్యేక పూజలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు భజన కార్యక్రమం, ఒగ్గు కథ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కాగా నేడు గురువారం స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యాదవ సంఘ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ

**(మొదటి పేజీ తరువాయి)**

తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నరని తెలిపారు.పోలింగ్ సిబ్బందికి అందించిన పోలింగ్ మెటీరియల్ ను పరిశీలించుకోవాలి, బ్యాలెట్ పత్రాలు, మెటీరియల్, బ్యాలెట్ బాక్స్ , తదితర సామాగ్రి లను భద్రంగా పోలింగ్ కేంద్రాలకు తీసుకొన్ని వెళ్లాలని తెలిపారు. పోలింగ్ రోజున ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించాలని, ప్రతీ రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలియపరచాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ ప్రభాకర్, సీపీఓ రాజారాం, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తాండూర్ త్రీలింగ రామేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే.

**(మొదటి పేజీ తరువాయి)**

, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాకతీయుల నాటి కాలంలో నిర్మాణమైన సుమారు వేయి ఏళ్ల చరిత్ర గల ఈ ఆలయం అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. మాహా శివరాత్రి సందర్భంగా ఈ ఆలయం వద్ద నాలుగు రోజుల పాటు జరిగే ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయని తెలిపారు. పరిసర మండలాల, వివిధ జిల్లాలకు చెందిన వేలాది మంది భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలుగజేస్తు ఒదన్నారు. ఎంతో మహిమాన్విత శైవ క్షేత్రమైన ఈ త్రిలింగ రామేశ్వరా లయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ పుణ్యక్షేత్రంలో తాను పూజలు చేయడం తను అదృష్టంగా భావిస్తున్నానని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ పరమశివుని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు శాలువతో ఘనంగా సన్మానించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ ,నాయకులు రామచంద్రా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కిష్టయ్య , ఇమామ్ , శ్రీరామ్ గౌడ్ తో పాటు ఆలయ కమిటీ అధ్యక్షుడు దత్తు, ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

**సూర్య మాక్లూర్**

తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన చోటుచేసుకుంది.మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం మండల శివారులో గల ఆర్టీసీ కాలనీకీ చెందిన రవి అనే వ్యక్తి కుటుంబ సమేతంగా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాంచద్రపల్లిలో గల శివాలయనికి వెళ్ళగా ఇంటికి తాళం ఉండడాన్ని గమనించిన దొంగలు ఇంట్లో చోరికి పాల్పడ్డారు.2 తులాల బంగారం,12 తులాల వెండి ఎత్తుకెళ్ళినట్టు బాధితుడు తెలిపాడు.బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## త్రివేణి సంగమ గోదావరిలో భక్తుల పుణ్యస్నానాలు

**సూర్య రెంజల్**



మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నదికి భారీ ఎత్తున భక్తులు పోటెత్తడంతో నది పరివాహక ప్రాంతమంతా శివనామస్మ రణంతో మారి మోగి పోయింది. బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నలుమూలల నుండి మరియు మహారాష్ట్ర లోని పలు గ్రామాల నుండి భారీ ఎత్తున భక్తులు త్రివేణి సంగమ గోదావరికి తరలివచ్చి స్నానాలను ఆచరించి, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గోదావరి నదిలో గల శివాలయంలో మరియు ఒడ్డున గల శివాలయంలో అభిషేకలను, పూజ కార్యక్రమాలను భక్తులు బారులు తీరి శివనామస్మరణంతో శివుని యొక్క దివ్య దర్శనం చేసుకున్నారు.నదిలో స్నానాలను ఆచరిస్తే సర్వపాపాలు తొలగిపోయి, అష్టైశ్వర్యాలు, పుణ్యాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. గోదావరి నదికి వచ్చే భక్తుల సౌకర్యార్థం మేరకు ఏర్పాట్లు చేపట్టారు.



# హర హర మహాదేవ శంభో శంకర

**సూర్య మోర్తాడ్**



హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తి పారవశ్యంతో కదులుతూ శివాలయాలలో భక్తులు దర్శనాలు చేసుకున్నారు. ఎటు చూసినా భక్తిపార వశ్యమే. వేకువ జాము నుండి సాయంత్రం వరకు కూడా ఆలయాల్లో భారీ క్యూ లైన్లు, అభిషేకాలు, అర్చనలు, కళ్యాణోత్సవాలతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మోర్తాడ్ మండల కేంద్రంలోని అత్యంత పురా తనమైన మహిమాన్వితమైన శ్రీ రాజరా జేశ్వరి స్వామి ఆలయంలో మూడు రోజులుగా జరుగు తున్న త్రయార్నిక ఉత్సవాలలో బుధవారం వేకువ జామున మూడు గంటలకే ఆలయంలోని శివలింగానికి మహా రుద్రాభిషేకాన్ని నిర్వహిం చారు. వేద పండితుల వేద ఘోషలో పంచామృ తాలతో స్వామివారికి నిర్వహించిన అభిషేక కార్యక్ర మంలో గ్రామ అభివృద్ధి కమిటీ పాల్గొంది. బిల్వ పత్రాలు, మారేడు దళాలతో విశేషమైన పూలతో స్వామివారికి ప్రత్యేక అలంకారం గావిం చారు. అప్పటికే ఆలయానికి చేరుకున్న భక్తులు క్యూ లైన్ లో నిలవడడంతో వారందరికీ దర్శనాన్ని అందజేశారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు కూడా క్యూలైన్ లు కొనసాగాయి. అనంతరం ఆలయం ప్రక్కన ప్రత్యేకంగా ఏర్పా టు చేసిన కళ్యాణ వేదికలో శివపార్వతుల కల్యా ణోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా వేదొక్త ంగా నిర్వహి ంచారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తు లతో వేద పండితులు మహా సంకల్పం గావిం చారు. అనంతరం సాయంత్రం ఆలయం చుట్టూ పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి జరిగే రథోత్సవానికి విశేష ఏర్పాట్లు చేస్తున్నారు. మోర్తాడ్ లోని రాజరాజేశ్వర స్వామి వారు చాలా కుటుంబాలకు ఇలవేల్పు కావడంతో సుదూర ప్రాంతాల నుంచి కుటుంబ సమేతంగా తరలివచ్చిన భక్తులు ఆలయ ఆవరణలోనే నివాసం ఉండి ప్రత్యేక కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. రెండు రోజులపాటు ఆలయంలోనే ఉండి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మోర్తాడ్ తో పాటు మండలం పరిధిలోని షట్ పల్లి, ధర్మోరా, వడ్యాట్, పాలెం గ్రామాలలోని శివాలయాల్లో శివ రాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహి స్తున్నారు. ఆయా ఆలయాల్లో భక్తజన సందోహాల మధ్య అభిషేక అర్చనాది కార్య క్రమాలను వేద పండితులు నిర్వహించారు. అన్ని ఆలయాల్లోనూ రాత్రి జరిగే రథోత్సవాలకు ఏర్పా ట్లు చేస్తున్నారు. మహాశివరాత్రి పర్వదినాన ఉపవాస దీక్షలో ఉండే భక్తులంతా ఆలయాల్లో అర్ధరాత్రి జరిగే లింగోద్భవ దర్శనం చేసుకు నేందుకు సిద్ధమవుతున్నారు. శివదీక్ష చేపట్టిన స్వాములంతా ఆలయాల్లో జరిగిన భజన కార్యక్రమాల్లో పాల్గొని భక్తి ప్రపత్తులను చాటుకున్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం

**సూర్య- నవీపేట్:**



మండల కేంద్రంలో గల శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబల కళ్యాణ మహోత్సవాలను విశ్వబ్రాహ్మణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు భక్తులు హాజరై స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు భూమాచారి మాట్లాడుతూ. మహాశివరాత్రి పర్వదినాన విశ్వాన్ని శాసించిన విశ్వకర్మ కాలజ్ఞాన రచనకర్త శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషకరమని. ప్రపంచంలో ఏ వింత జరిగినా బ్రహ్మంగారు ఆనాడే చెప్పారు. అంటూ ప్రజలు నేటికీ గుర్తుకు తెచ్చుకుంటూ ఉంటారని. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తన కాలజ్ఞానంలో భవిష్యత్తు గురించి చెప్పిన ఎన్నో విషయాలు నిజమయ్యాయని గుర్తు చేశారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యక్షులు కృష్ణ చారి, కార్యదర్శి శ్రీధర్, కమ్మరి శ్రీనివాస్ తోపాటు విశ్వ బ్రాహ్మణులు కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోడెలను వదిలి మొక్కు తీర్చుకున్న చైర్మన్

**సూర్య- నవీపేట్**



మండలంలో గల నాళేశ్వర్ గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో మహాశి వరాత్రి పండుగను పురస్కరించు కుని ప్రాథమిక వ్యవసాయ సహకా ర సంఘం బినోల అధ్యక్షులు మగ్గరి హన్మండ్లు కుటుంబ సమేతంగా బుధవారం భక్తిశ్రద్ధలతో కోడె దూడలను వదిలి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మహాశివరాత్రి సందర్భంగా గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయని. మొదటిరోజు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి కోడెదూడలను వదిలి మొక్కులు తీర్చుకుంటారని, రెండవ రోజు అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరీన్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శెట్పల్లిలో శివపార్వతుల కళ్యాణం

## -ఇంటింట మార్మోగిన శివనామ స్మరణం

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండలంలోని శెట్పల్లి గ్రామంలో బుదువారం శివపార్వతుల కళ్యాణం మహోత్సవం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలోని మల్లికార్జున స్వామి మందిరంలో శివరాత్రి ఉత్సవాల్లో గ్రామస్తులు పాల్గొన్నారు. శివపార్వతులకు లింగంపేట్ విశ్వేశ్వర పంతులు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు వదిలారు. మండలంలోని అయ్యపల్లి ప్రభుస్వామి దేవాలయంలో వివిధ గ్రామంలో శివ భక్తులు మందిరాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఇంట శివునికి పూజలు చేస్తూ శివ పార్వతులకు మొక్కుకున్నారు. అనంతరం ఉపవాసాలు వదిలారు. ప్రతి ఇంట శివనామ స్మరణం మార్మోగాయి ఈ ఉత్సవాల్లో గ్రామ పెద్దలు యువకులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐదు రోజుల పాటు అత్యంత వైభావంగా ఉత్సవాల కార్యక్రమల ఏర్పాటు

### -ఆలయ దర్శనానికి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు

**సూర్య కమ్మర్ పల్లి**





నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని ఉప్లూర్ గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా బాల రాజరాజేశ్వరస్వామి ఆలయానికి చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి ఆలయ దర్శనం చేసుకుని అక్కడే ఉపవాసలతో నీలారంతో ఉంటూ శివుడిని నామస్మరణ చేస్తూ రాత్రంతా తెల్లవారుజాము వరకు ఆలయంలోనే గడుపుతారు. దీనిలో సందర్భంగానే ఈ మహాశివరాత్రి సందర్భంగా ఐదు రోజుల పాటు ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఉత్సవానికి వేలాది భక్తులు ఆలయాన్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు, కోడె దూడలా మొక్కులు,పుష్కరిని స్నానాలు,బెల్లంతో తులాబారం కూడా జరుపుతారు. ఈ ఉత్సవాలకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను చేస్తారు. మరియు అంతేకాకుండా ఈ ఆలయానికి ప్రత్యేక కథనం ఏమిటంటే వేములవాడ చిన్న వేములవాడ బాల రాజరాజేశ్వర స్వామి ఆలయం అని భక్తులు కోరికలు కూడా తిరుతయని చుట్టూ పక్కల గ్రామ ప్రజలు చాలా నమ్ముతారు ఈ ఆలయానికి వస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సోమ దశరథ్, గ్రామ కమిటీ సభ్యులు ఆలయ ప్రధాన అర్చకుడు హై గ్రీన్ పాల్గొని ఉత్సవాల కార్యక్రమాలు విజయవంతం చేయడం జరిగింది.



## శివనామస్మరణతో మారుమోగిన ఆలయాలు

**సూర్య- బిక్కనూర్**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించా రు. మండల కేంద్రంలోని దక్షిణ కాశీగా పిలవబడి శ్రీ సిద్ధిరా మేశ్వర ఆలయంలో బుధవారం తెల్లవారుజాము నుండి పెద్ద సంఖ్య లో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే మండలంలోని కాచాపూర్ గ్రామంలో శ్రీ వీరవేశ్వర స్వామి శోభయాత్ర బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకొని ఆలయంలో భక్తులు, పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల నుండి భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఆలయంలో స్వామివా రికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వీరేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్రగా ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు, పెద్ద ఎత్తున భక్తి గీతాలు ఆలపిస్తూ శోభాయాత్రను కొనసాగి ంచారు. గ్రామ ప్రజలు స్వామి వారి శోభాయాత్రను కనులారా తిలకిం చారు .అనంతరం ఆలయం వరకు శోభయాత్రను తీసుకువచ్చారు.

## రాజంపేటలో ఘనంగా శివరాత్రి వేడుకలు

## అభిషేకం అందుకున్న శివయ్య

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలం కేంద్ర సమీపంలో మేకల వాడలో పులిహోరన్ని (రాజేశ్వర స్వామి) ఆలయంలో మహాశివరాత్రి ని పురస్కరించుకొని అతి పురాతన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కాకతీయుల కాలంలో కాకతీయ వంశంలో చివరి మహారాజు ప్రతాపరుద్రుడు ఆలయానికి సూదుర ప్రాంతంలో రాతిబావిని నిర్మించి ఆ బావిలోని నీళ్లతో స్వామివారికి అభిషేకం చేసేవారు కాలక్రమేణా ఆదరణ కోల్పోయిన ఈ చారిత్రక దేవాలయం శిధిలావస్థకు చేరింది. రాతిబావి నీళ్లతో శివయ్య కు అభిషేకం చేయండంతో హర్షాతిరేకాలు వెల్లి విరిసాయి..ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ కాకతీయుల నాటి ఈ దేవాలయానికి పూర్వవైభవం తీసుకొస్తానని సకల సౌకర్యాలు కల్పించడంతో పాటు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని పలువురు కోరుతున్నారు..

## శివయ్యను దర్శించుకున్న తాహాసిల్దార్

**సూర్య- నవీపేట్:**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో గల లింగంగుట్ట శ్రీ శనీశ్వర సహిత స్వయంభు శివాలయంలో స్థానిక తాహాసిల్దార్ వెంకటరమణ బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించి శ్రీశ్రీశ్రీ రాజయోగి సిద్దేశ్వర మహారాజ్ ఆశీస్సులు తీసుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముందుగా మండల ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల ప్రజలందరూ మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.



# ఘనంగా కొనసాగిన శివరాత్రి ఉత్సవాలు

**సూర్య బాల్కొండ**

బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గం కేంద్రం లోనీ అల్లకొండ ఖిల్లా గుట్ట పైన మహాశివరాత్రి పర్వ దినాన భక్తులు ఆలయాన్ని మహ శివరాత్రి రోజు భక్తులు ఉదయం నుండి హర హర మహ దేవ శంభో శంకర అని కొండ రాళ్ళని ఎక్కుతూ నినాదాలు చేస్తూ శివలింగాన్ని దర్శించారు.ఈ ప్రాంత ధట్ట మైన అడవి,కోతులు, అడవి పందులు కొండ చిలవకు నిలయ%శీ% వాటిని లెక్క చేయకుండా ప్రజలు శివలింగాన్ని దర్శించారు.ఇది ఇలా ఉండగా ఖిల్లా కింది భాగంలో (కొండ అగుగు భాగం) లో రాజా మహల్, దర్బార్, నాట్య మందిరం కూడుకొని ఉంది.రాజా మహల్ పై భాగాన గుట్టపైన ఉన్న శివలింగాన్ని 1026 అల్ల కొండ చివరి రాజ కూమర్తే "సైదానాభి" నిత్యం పూజించిన శివలింగం ఊడటం,ఈ శివ లింగానికి అనుకొనే ఉత్తరం వైపు గుర్రం ఉండట విశేషం, ఈ ఆలయానికి దక్షిణ, ఉత్తర రెండు వైపులా పెద్ద బండ రాళ్లు పైన మరో పెద్ద పరుపు బండ (స్లాబ్ వేసినట్లుగా) ద్వారం లేకుండానే,చూడటానికి ఇళ్లు మాదిరిగా ఉంది.ప్రతి సోమవారం ఈ లింగానికి అభిషేకం చేయడానికి శివ భక్తుడైన అంజయ్య, వీరికి తోడుగా రాజు(రాజేష్)తో పాటు మరికొందరు శివ భక్తులు వచ్చి శివలింగాన్ని పూజిస్తూ ఉంటారు. ఈ లింగానికి అనుకొనే పాము నివసించే



ద్వారం ఉంది,ఈ ద్వారం గుండా ప్రతి రోజు పాము వచ్చి శివ లింగం చుట్టూ తిరిగి వెళు ుందని ప్రతి సోమవారం వచ్చే ఏం.అంజయ్య,రాజు(రాజేష్) తెలియజేశారు.ఈ కొండ పైన ఉన్న ఆలయాన్ని ప్రతి సంవచ్చారం మహ శివరాత్రి రోజున దర్శించడానికి బాల్కొండ నుండే కాకుండా చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు శివ దర్శనం చేసుకొని వెళ్తారని సంతానం లేని వారికి సంతానం తో పాటు సిరిసంపదల కోసం ఈ లింగాన్ని ఆరాధిస్తారని అల్ల కొండ ఖిల్లా పరిరక్షణ సమితి అధ్యక్షులు బుసం సత్యనారాయణ, కార్యనిర్వహక అద్యక్షులు బి.ఆర్.నర్సింగ్ రావు,సంయుక్త కార్యదర్శులు డా,,డి.పవన్,ఏస్.సంతోష్ వివరించారు.ఇది ఇలా ఉండగా అలాగే ఊరి పొలి మేర లో స్వయంభూ వెలసిన లింగంమయ్య ఆలయాన్ని మహ శివరాత్రి రోజు భక్తులు ఉదయం నుండి భక్తులు శివ లింగాన్ని దర్శనం చేసుకున్నట్లు ఆలయ అర్చకులు శ్రీశ్రీ శ్రీ గణేష్ జోషి తెలిపారు.ఈ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజల కార్యక్రమాలు జరిగినట్లు బాల్కొండ ఆమ్ సంగం పెద్ద మనుషుల ఆధ్వర్యలో జరగడం విశేషం. శివరాత్రి ఉచ్చవాల్లో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు రాకుండా మంచినీరు,వసతి సౌకర్యాలు లింగమయ్య ఆలయ కమిటీ కి చెందిన తోట మహేష్,గుట్ట పక్క గంగాకిషన్, కద్దుల పెద్ద రాజేశ్వర్, వేంపల్లి చింతా మన్న చిన్నయ్య, తోట పెద్ద చిన్నయ్య,కోమటి లక్ష్మన్, గా%శీ%డ్ల నడ్పి రాజేశ్వర్, పాడ్డే అరవింద్ పాల్గొన్నారు.27 వ తేదిన ఉదయం నుండి మహ అన్నప్రసాద%శీ% శ్రీశ్రీ భూసం సత్యనారాయణ కుటుంబం ద్వారా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు వివరించారు.ఈ అన్నదాన కార్యక్రమం కొన్ని సంవచ్చారాల నుండి పై కుటుంబం వారే చేయడం విశేషం.

### శంభో శంకర, హర హర మహాదేవ అనే శివనామస్మరణతో

# మారుమోగిన నీలకంఠేశ్వరాలయం..!

### - శివపార్వతుల కల్యాణానికి హాజరైన ఎమ్మెల్యే మదన్మోహన్ రావు

**సూర్య ఎల్లారెడ్డి.**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఎల్లారెడ్డి నీలకంఠేశ్వర ఆలయంలో ఉదయం నుండి హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తుల కోలాహలం తో ఆలయం మారుమోగింది ప్రాతం కాలం నుండి భక్తులు అభిషేకాలు అర్చనలు నిర్వహించారు ప్రత్యేక పూజలు నిర్వహించారు శివాలయంలో



భక్తులతో కిటకిట లాడింది అనంతరం మధ్యాహ్నం ఆలయ పూజారి సంగప్ప శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు నాయి కోటి రవీంద్ర అప్ప ఇంటి నుండి పట్టు వస్త్రాలను మేళతాళాలతో ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రధాన రహదారి మీదుగా నీలకంటే శివాలయం చేరుకున్నారు శివపార్వతుల కళ్యాణానికి పెళ్లి పెద్దలుగా నాయి కోటి రవీందర్ అప్ప దంపతులు, ముత్తు రామప్ప దంపతులు, ఆశలి అశోక్ రాధిక దంపతులు కూర్చున్నారు పూజారి సంగప్ప ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం జరిపించారు శివపార్వతుల కళ్యాణానికి ఎమ్మెల్యే మదన్మోహన్రావు తిలకించారు అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే బడ్జెట్లో ఆలయానికి



నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తానని భక్తుల సమక్షంలో తెలిపారు అనంతరం ఆయనకు ఆలయ కమిటీ సత్కరించారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు ఆలయాన్ని దర్శించుకున్న భక్తులకు బజరంగ్దళ్ ఆధ్వర్యంలో పండ్లను పంపిణీ చేశారు కార్యక్రమంలో పుర ప్రముఖులు నాయకులు వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

## ఈత రాక నదిలో యువకుడి మృతి

**సూర్య రెంజల్ :**

మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరిలో బుధవారం ఈత రాక యువకుడు మృతి చెందినట్లు ఎస్సై సాయన్న తెలిపారు.కథనం మేరకు వివరాల్లోకి వెళ్తే బోధన్ మండలం బర్దిపూర్ గ్రామానికి చెందిన ఆయిటి వర్ధన్ (23) అనే యువకుడు కందకుర్తి గోదావరి నదిలో స్నానం ఆచరించడానికి ఉదయం 10 గంటల సమయంలో వచ్చామని, స్నానమా చరిస్తున్న సమయంలో ఈత రాకపోవడంతో నీట మునిగిపోయాడని స్నేహితుడు విగ్నేష్ తెలిపాడని ఎస్ఐ పేర్కొన్నారు. మృతుడి తల్లి ఆయిటి స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## వైభవంగా మల్లికార్జున స్వామికి గంపల సమర్పణ

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని తిప్పాపూర్ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో ఉన్న మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవాలలో భాగంగా రెండో రోజు బుధవారం ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి గంపల సమర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ యాదవ సంఘం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయంతో పాటు ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామదేవతల ఆలయాలలో ప్రత్యేక పూజలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు భజన కార్యక్రమం, ఒగ్గు కథ తదితర కార్యక్రమాలను నిర్వహించారు.

## కుంటలో పడి మహిళ మృతి

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని మోతే గ్రామానికి చెందిన పాగాల సంగవ్వ 53 అనే మహిళ కుంటలో పడి మృతి చెందిందని లింగంపేట్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.పాగాల సాయవ్వ తన భర్త పాగాల భూమయ్యను దగ్గు దమ్ముతో బాధపడు తుండగా అతనిని గత వారం రోజుల క్రితం ఎల్లారెడ్డి ప్రైవేట్ దవాఖానలో తీసుకువెళ్లి చూపించిన ఆరోగ్యం బాగుపడక పోవడంతో మళ్లి నాలుగు రోజుల క్రితం కామారెడ్డి ప్రైవేట్ దవాఖానాలో చూపించుకున్న ఆరోగ్యం నయం కాలేదన్నారు.మందులు తీసుకొని ఇంటికి వచ్చామన్నారు.ఇంటికి వచ్చినప్పటి నుండి నా భార్య పాగాల సంగవ్వ పిచ్చిపిచ్చిగా చేస్తూ మతిస్థిమితం కోల్పోయిందన్నారు.ఈనెల 25 న సాయంత్రం 6:30 నిమిషాములకు నా భార్య పాగాల సంగవ్వ ఇంట్లో నుంచి బయటకు వెళ్లడంతో వెంటనే నా కుమారుడు కిషన్ తన తల్లి కొరకు వెతుకుతుండగా గ్రామ శివారులోని కుడుకుంట్ల కుంటలో పడి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుండగా గ్రామస్తుడు సత్తూరి రాములు,భాగాల కిషన్ బయటకుతీసి ఇంటికి తీసుకురాగా నా భార్య మృతి చెందిందని అన్నారు.భర్త పాగాల భూమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందన్నారు.

## మాక్లూర్లో మహా యజ్ఞం

**సూర్య మాక్లూర్**



మండల కేంద్రంలో గల బ్రహ్మంగారి ఆలయంలో మహా శివరాత్రిని పురస్కరించుకొని గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారికి యజ్ఞం,కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.ఈ మహా యజ్ఞంలో దంపతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి అధ్యక్షుడు ప్రసాద్,రవి,రమణ,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అదృశ్యం కేసు నమోదు

**సూర్య రెంజల్ :**

మండలంలోని తాడిబిలోలి గ్రామానికి చెందిన వృద్ధుడు అదృశ్యం అయిన కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయన్న తెలిపారు. కథనం మేరకు వివరాల్లోకి వెళ్తే తాడి బిలోలి గ్రామానికి చెందిన సాకినిగారి పోశెట్టి (60) అనే వ్యక్తి ఈనెల 21వ తేదీన తెల్లవారుజాము ఐదు గంటల నుండి కనిపించడం లేదంటూ కుమారుడు సాకినిగారి రవి ఫిర్యాదు చేశారని ఎస్సై తెలిపారు. కనిపించకపోవడంతో చుట్టుపక్కల గ్రామాలలో మరియు బంధువులలో ఇండ్లలో వెతికిన కూడా ఆచూకీ లభ్యం కాలేదని ఫిర్యాదుల పేర్కొన్నట్లు తెలిపారు.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## మరకతమహా లింగేశ్వర దేవాలయంలో ఘనంగా శివరాత్రి పూజలు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలోని మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వందలాదిగా భక్తులు శివనామస్మరణతో వివిధ ఆలయాలలో భక్తులు క్రి క్కిరిసిపోయారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలతో పాటు పూజలు స్వామివారి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహిం చారు. సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనే కమిటీ అధ్యక్షులు కిరణ్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా రేలా రేలా ప్రత్యేక పాటల కార్యక్రమాన్ని అర్ధరాత్రి 12 గంటల వరకు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. రాత్రి 8 గంటల నుండి 12 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతు%శీ%దని వారు తెలిపారు. స్వామివారు భక్తుల సహకారంతో అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు తెలిపారు.

## డీఎఫ్ఓ నిఖిత ను కలిసిన నూతన టింబర్ సామిల్ అసోసియేషన్ సభ్యులు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కామారెడ్డి డిఎఫ్ఓ భోగా నిఖిత ను కలిసి ఎన్ టి పి ఎస్ ఆన్లైన్లో పర్మిట్ల ఆలస్యం గురించి, లైసెన్స్ లు రిన్వల్స్ మరియు ఇతర సమస్యల. గురించి వినతి పత్రం సమర్పించి, పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా కో కోరినట్లు వారు తెలిపారు. కామారెడ్డి జిల్లా సామిల్. అండ్ టింబర్ డిపో వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం ఇతర సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణంతో మారుమోగిన శివాలయాలు

**సూర్య రెంజల్ :**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని శివ ఆలయాలు శివనామస్మరణతో మారుమోగిపోయాయి. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా ఉదయం మహా శివునికి అభిషేకాలను నిర్వహించి అలంకరణలను చేపట్టారు. ఉదయం నుండి భక్తులు భారీ ఎత్తున శివ ఆలయాలకు తరలి వెళ్లి అభిషేకాలను పూజ కార్యక్రమాలను నిర్వహించారు. మాఘ మాసంలో వచ్చే శివరాత్రి రోజున లింగోద్భావన జరగడంతో శివరాత్రిని జరుపుకుంటారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ఉపవాస దీక్షలు, రాత్రుల్లో జాగరణ చేపడతారు. భక్తుల సౌకర్యార్థమేరకు తాగునీటి సౌకర్యం, పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయాల వద్ద ఉపవాస దీక్షలను ఉపసంహరించేందుకై అన్నప్రసాద్ కార్యక్రమాలను ఆలయ కమిటీలు నిర్వాహకులు ఏర్పాట్లను నిర్వహిస్తారు.